


# వృద్ధాప్యం

కొఠారి వాణీ చలపతిరావు

## "అంకుల్, ప్లీజ్"

కోమల కంఠస్వరం వినిపించిన వైపు ఆశ్చర్యంగా, అనుమానంగా చూశాడు గోపాలరావు. తననుకాదని సరిపెట్టుకొని తనదారిన తను పోయే ప్రయత్నంలో స్కూటర్ స్టార్ట్ చేయబోయాడు. ఈయనకు చెవుడా ఖర్మ అన్నట్టుగా అతనివంక అసహనంగా చూసి ''మిమ్మల్నే అంకుల్'' అంది ఆ అమ్మాయి.

ఈసారి పరిశీలనగా ఆమెవైపు చూశాడు గోపాలరావు. అందమైన అమ్మాయి ! బిగువైన బట్టల్లో నుండి బైటికి తొంగిచూస్తూ మురిపిస్తున్న అయస్కాంతంలాంటి యవ్వనం ! ఈమె కాలేజి విద్యార్థిని' అని పరిచయం చేస్తున్నట్లున్న చేతిలోని పుస్తకాల దొంతర !

''ప్లీజ్, అంకుల్! ఈ రోజు ఎగ్జామ్ ఉంది. బస్సులో వెళే టైమ్‌లేదు.''

''అంకుల్! అంకుల్!'' అన్న ఆమె మాటలు హృదయంపై సమ్మెట పోట్లలా బాధిస్తున్నాయి గోపాలరావును. ఏదో కసి, అనవసర కోపం అప్రయత్నంగానే అతనిలో అలజడిని రేపాయి. ఛ ! ఛ ! ఈమెవరో చదువుకున్న మూర్ఖురాలిలా ఉంది. బొత్తిగా మానర్స్ తెలవదు. ఎవర్ని ఎలా సంబోధించాలో కూడా తెలియదా ? పెళ్ళయి ఉంటే ఈపాటికి నలుగురు పిల్లల తల్లి అయే వయసుంది! తనను అంకుల్! అంకుల్! అని పిలుస్తుందేమిటి ఖర్మ ! తనలో తనే విసుక్కున్నాడు గోపాలరావు.

మరోమారు అడగడంతో తప్పనిసరయి కాలేజీ దగ్గర ఆ అమ్మాయిని డ్రాప్ చేశాడు గోపాలరావు.

''థాంక్యూ, అంకుల్!'' అంటూ హడావుడిగా పి. జి. కాలేజి గేటువైపు నడిచింది ఆ అమ్మాయి.

వెళ్తున్న ఆమె వంక కసిగా చూసి, కోపంతో 'నాన్సెన్స్ ఆంటీ!' అనబోయి, ఆ ఆఖరి మాటను గొంతులోనే అణచిపెట్టాడు గోపాలరావు.

ఆ సాయంత్రం అన్యమనస్కంగానే ఇంటికి చేరిన గోపాలరావుకి చిరునవ్వుతో ఎదురొచ్చి స్వాగతం చెప్పింది శ్రీమతి సావిత్రి. 'ఈరోజు ఏదో విశేషముంది!' మనసులోనే అనుకున్నాడు గోపాలరావు. అలవాటు ప్రకారం టీ కప్పు చేతి కిస్తుందనుకున్న అర్ధాంగి అరగజం పొడుగున్న జాబితా చేతిలోపెట్టి 'త్వరగా వెళ్ళి సామాను పట్టండి!' అంది, బయటికి తరుముతున్నట్లుగా. భార్య వంక ప్రశ్నార్థకంగా చూశాడు గోపాలరావు.

''అమ్మాయి పెద్దమనిషయింది ! పేరంటం చేయాలి!'' అమితోత్సాహంతో అంది సావిత్రి.

''అప్పుడే!'' నోరెళ్ళబెడుతూ, గుడ్లు తేలేసి ఆశ్చర్యంగా అన్నాడు గోపాలరావు.

''ఇంకా చిన్నపిల్లా! ఇప్పుడు దానికి పదహారేళ్ళు.''

ఈసారి మరింత ఆశ్చర్యపోయాడు గోపాలరావు. ఏదో కొత్త విషయం వింటున్నట్లుగా ఉంది అతనికి.

సుధకు పదహారేళ్ళా! స్కర్ట్‌లు, గౌన్లు వేసుకుని స్కూలుకు వెళ్ళే సుధ ఎంత చిన్నపిల్లలా కనిపిస్తుంది? ఆడపిల్ల చూస్తూ చూస్తూ ఉండగానే ఎంత త్వరగా ఎదిగిపోతుంది! పెద్దమనిషిగావటం ఆలస్యం పెళ్ళికూతు రవుతుంది! పెళ్ళికూతురయిన మరునాడే అమ్మ అవుతుంది. తన కూతురు సుధ అమ్మ అయితే, తను తాతయ్య అవుతాడు. అంటే ఇక ముసలివాడయినట్లేగా తను. ఆ భావనతో గోపాలరావు మనసంతా నిర్లిప్తత, వైరాగ్యం చోటు చేసుకున్నాయి. వేదాంతిలా భావయుక్తంగా ఒక నిట్టూర్పు విడిచాడు గోపాలరావు.

డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిల్చొని అందంగా క్రాప్ దువ్వుకుంటుంటే, నల్లటి జుట్టులోనుండి దొంగ చూపులు చూస్తున్న తెల్ల వెంట్రుకలను గమనించాడు గోపాలరావు. ఇంకాస్త పరిశీలనగా చూసుకుంటే ముఖంలో ముడుతలు, ముదురుతనం కూడా దర్శనమిచ్చాయి. బోలెడు దిగులు పడిపోయాడు. మనిషి ఏదయినా భరించగలడు గానీ, తను వృద్ధాప్యంలోకి అడుగు పెడుతున్నానన్న భావనను మాత్రం భరించలేడు. నిత్య యవ్వనుడిగా ఉండిపోవాలన్నది మానవుడి తీరని కోరికలలో ఒకటి. అది ప్రకృతి విరుద్ధం అని అతనికీ తెలుసు. అయినా, అలా కోరుకోవటంలోని వింత మనస్తత్వం వ్యక్తమవుతున ది.

ఈరోజు ఉదయం వీధిలో పాతిక సంవత్సరాల ఆ అమ్మాయి తనను అంకుల్! అని ఎందుకు పిలిచింది అన్న సందేహానికి ఇప్పుడు సమాధానం దొరికింది గోపాలరావుకు. ఒక్కసారి తన వయసును గుర్తుకు తెచ్చుకున్నాడు. 'నలభై!' బాధగా మూలిగింది మనసు. ఆ తరువాత అశాంతిని కలిగిస్తున్న ఆ వర్తమానాన్ని...ఒక్క నిముషం పక్కకు పెట్టి గతంలోని మధురస్మృతులవైపు పరుగులు పెట్టింది మనసు.

కాలేజీ జీవితంలోని గ్లామర్ కళ్ళముందు కదిలి అతన్ని గిలిగింతలు పెట్టింది. తనంటే పడి చచ్చే కాలేజీ అమ్మాయిలంతా ఒక్కసారి గుర్తు వచ్చారు. తన స్నేహంకోసం ఎంతోమంది జీవులు గాస్తూ, వాలు చూపులు, చిరునవ్వు లతో తనను లొంగదీసుకోవాలని ప్రయత్నించే వాళ్ళు! ఆ జీవితంలో ఎంత ఆనందం, గర్వం ఉంది! ఎంత థ్రిల్ ఉంది?!

ఆ తరువాత ఆఫీసులో టైపిస్ట్ రోజీ! సెక్రటరీ శకుంతల. తనను ప్రేమించడంలో పోటీలు పడ్డారు. తన స్పర్శ సుఖంకోసం ఏదో వంకతో తనని మీద మీద కొచ్చేవాళ్ళు. అయినా వాళ్ళ కా ఛాన్సు ఇవ్వలేదు తను! కారణం తను ఏకపత్నీ వ్రతుడు కావటం. దురలవాట్లనే జబ్బు లేవీ తనను అంటుకోకపోవడం. అయినా, తనంటే పడిచచ్చే వాళ్ళున్నారంటే తనకూ ఆదరకమైన ప్రేమ వాళ్ళపై పెరిగిపోయింది. తన అందానికి చిత్తయిపోయే ఆడపిల్లలున్నారంటే... అదో తెలి యని ఆనందం, గర్వం కలిగేవి. తనను లైక్ చేస్తున్న వాళ్ళంటే తనకు తెలియకుండానే తనలో వాళ్ళమీద లైకింగ్ ఏర్పడిపోయేది!

హాహా! జీవితమంటే అదే జీవితం! మధుర మైన వూహలకు, కమ్మని కలలకు ఆలవాలం! అందం, యవ్వనం, ఆకర్షణలతో ఆ జీవితం ప్రతిక్షణం స్వర్గసీమల్లో విహరించింది. ఇప్పుడు ఇకేముంది? యవ్వనపు ప్రొద్దు గ్రుంకి పోతున్నది. బాధ్యతల బరువులు, సమస్యల సాలె గూళ్ళు ఇక జీవితంలోని ఆనందాన్ని తినేస్తాయి. 'జీవితం అంటే కేవలం జీవించి ఉండటమే' నన్న నిర్వచనం సార్థకమయ్యే రోజులు దగ్గరి కొస్తు న్నాయి. రాబోయే వృద్ధాప్యం బ్రహ్మరాక్షసిలా కళ్ళముందు నిలిచి భయపెడుతుంటే, భవిష్యత్తును భయంకరంగా వూహించుకుంటూ కలవరపడి పోయాడు గోపాలరావు.

"ఆ అద్దం ముందు నుంచి ఎంతసేపటికీ కదలరేం?" అన్న భార్య కేకతో ఉలిక్కిపడి మరొక్కసారి తన ప్రతిబింబం వంక జాలిగా చూసుకొని బయటపడ్డాడు గోపాలరావు.

● ● ●

ఆ రోజు గోపాలరావుకు షష్ఠిపూర్తి మహో త్సవం జరగబోతున్నది. ఇంట్లో అంతా పండుగ చేసుకుంటున్నారు. కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, మనవలు, మనుమరాళ్ళు—వీళ్ళందరితో ఇల్లు సందడిగా కళకళలాడుతున్నది. ఇంకా ముఖ్య మైన స్నేహితులు, బంధువులు కూడా వచ్చారు.

ఇప్పుడు గోపాలరావులో చాలా మార్పు వచ్చింది. తలంతా ముగ్గుబుట్టలా తెల్లగా నెరిసిపోయింది. నుదుటిమీద ముడతలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. దాదాపు సగం పళ్ళు వూడిపోయి బోసి నోరు ఏర్పడింది. కళ్ళకు చత్వారం కళ్ళజోడు, చేతి కర్ర తోడయ్యాయి. బెల్‌బాటమ్ పాంట్ల స్థానంలో ఖద్దరు దోవతులు, పాలిష్టర్ చొక్కా లకు బదులు సిల్కు లాల్చీలు వెలిశాయి. దాంతో వయసుకు తగ్గ ఆ వేషం, పెద్దరికం అతనిపట్ల అందరికీ పూజ్యభావాన్ని కలిగించేలా ఉన్నాయి.

గోపాలరావు దినచర్యలో సైతం మార్పు వచ్చింది. 'జీవితంలో అలసిపోయారు! ఇక విశ్రాంతి తీసుకోండి' అని ఇంటికి పంపించింది ప్రభుత్వం. ఉదయాన్నే లేచి వాహ్యాళి కెళ్ళిరావటం, కాలకృత్యాలు తీర్చుకొని ఒక గంట భగవధ్యానం చేసుకోవటం, ఆ తరువాత భోజనం, నిద్ర—మళ్ళీ సాయంకాలం వాకింగ్, రాత్రికి రామాయణ కాలక్షేపం, భార్యతో ఇంటి విషయాలు చర్చిం చడం, తెల్లవార్లూ గుర్రుపెట్టి నిద్రపోవటం— ఇదీ గోపాలరావు దినచర్య. ప్రతిరోజూ వేళ తప్ప కుండా తన పనులు తను చేసుకుంటాడు. సమయం దొరికినప్పుడల్లా తన వయసు వాళ్ళతో పిచ్చాపాటీ, లోకాభిరామాయణం చర్చించటం గోపాలరావుకు అత్యంత ప్రీతిపాత్రమైన విషయం.

పెళ్ళిపీటలమీద ఠీవిగా, గంభీరంగా కూర్చు న్నాడు గోపాలరావు. యాభై ఐదేళ్ళ సావిత్రమ్మ సిగ్గుల మొగ్గలా ముడుచుకొని కూర్చుంది. ఆ సిగ్గు భర్తనుచూసి కాదు. ఆ వయసులో కొడుకుల్నీ, కోడళ్ళ ముందు...పెళ్ళి పీటలమీద అలా కూర్చు న్నందుకు! ఇంత హడావుడీ వద్దని చెప్పినా వినని పిల్లలమీద చిరుకోపం కలిగింది సావిత్రమ్మకు. అయినా తమ పట్ల ఇంత గౌరవాన్ని, అభిమానాన్ని చూపుతున్న పిల్లలంటే ఆ క్షణంలో ఆ మాతృ హృదయంలో సంతోషం పొంగి పొరలింది.

ఆ దంపతు లిరువురికీ ఆ సమయంలో తమ పెళ్ళిరోజు గుర్తొచ్చింది. తల వంచుకునే తన వం కే వాలు చూపులు చూసిన 'సావిత్రి' గుర్తు వచ్చింది గోపాలరావుకు. ఎవరూ చూడని సమయంలో దొంగచాటుగా భర్త చేసిన చిలిపి చేష్టలను తలచు కొని తనలో తనే ముసి ముసి నవ్వులు నవ్వుకుంది సావిత్రమ్మ. ఆ వృద్ధ దంపతుల గత స్మృతులను గ్రహించి గుంభనంగా ఎవరికి వారే చిరునవ్వు నవ్వుకున్నారు, షష్ఠిపూర్తి మహోత్సవాన్ని తిల కిస్తున్న పెద్దలు.

"తాతయ్యా! పెళ్ళయి పోయిందిగా! మరి హనీమూన్ ఎప్పుడు?" ఆ మాటకు అర్థం తెలియకపోయినా, తెలుగు సినిమాల పరిజ్ఞానంతో అమాయకంగా ప్రశ్నించాడు పన్నెండేళ్ళ రవి— తాతయ్యా, అమ్మమ్మల మధ్యలో దూరి

హాలంతా నవ్వులతో ప్రతిధ్వనించింది. గోపాల రావుగారి పెద్ద కూతురు, కొడుకు నెత్తిన ఒక మొట్టికాయ వేసి బరబరా బైటికి లాక్కెళ్ళింది వేగంగా. అక్కడే వుంటే తెలిసీ తెలియక వాడు ఇంకేమన్నా వాగుతాడేమోనని ఆమె భయం.

ఆ రోజు వళ్ళు తెలియని ఆ సంతోషంతో మళ్ళీ తన యవ్వనం తనకు తిరిగి వచ్చినట్లు అనుభూతి చెందాడు గోపాలరావు. కానీ, ఆ భ్రమ తాత్కాలికమైనది మాత్రమే!

ఆ సంబరం, సందడి అంతా ముగిసిన తర్వాత ఎవ రిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత లంకంత ఆ ఇంట్లో ముసలాళ్ళిద్దరూ బితుకు బితుకుమంటూ మిగిలిపోయారు.

పెద్ద కొడుకూ, పెద్ద కోడలూ ఇద్దరూ హైదరాబాద్‌లో డాక్టర్లు. రెండో కొడుకు, కోడలు ఇరాన్‌లో ఉంటున్నారు. పెద్ద కూతురు సుధ భర్తతో వైజాగ్ వెళ్ళి పోయింది. చిన్న కూతురు భర్త మద్రా సులో వ్యాపారం పెట్టాడు. వాళ్ళూ వెళ్ళి పోయారు.

అంతా ఎవరి దారిన వారు వెళ్ళి పోయారు. వెళుతూ, వెళుతూ సంతోషాన్ని, సందడిని తమ కూడా తీసుకుని వెళ్ళి పోయారు. ఎవరినీ ఉండ మన టానికి వీల్లేదు. ఎవరి పనులు వారివి. ఎవరి అవస రాలు వారివి. ఎవరి జీవితం వారిది. ఏమయినా అంటే, ముసలి వాళ్ళిద్దర్నీ తమతోటే వచ్చేయ మంటారు. సొంత ఇల్లు, పుట్టి పెరిగిన వాతావరణం వదిలి పోబుద్ధికాదు గోపాలరావుకు. సావిత్రమ్మ పరిస్థితి—రెక్కలున్నంత కాలం. తమిా, తన భర్త ఈ ఇంట్లోనే పడి ఉంటాం? అని మొండి కేసుకుని కూర్చుంటుంది తప్ప ఏ కొడుకింటికీ, కూతురింటికీ పోవటానికి అంగీకరించదు.

తనకు చేత నయిందేదో అదే వండి నాలుగు మెతుకులు ఉడకేసి పెడుతుంది. అదే పంచ భక్ష్య పరమాన్నాలుగా ఆరగించుకుంటాడు గోపాలరావు. అది సావిత్రమ్మ చేతి మహాత్యం. ఆమె ఏది చేసినా. . ఆ రుచిని అనుభవించవలసిందే తప్ప మాటల్లో చెప్పటం



సాధ్యం కానిది.

భోజనం కావటం ఆలస్యం చెరో మంచం ఎక్కి ఎదురెదురుగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటారు.

''పెద్దమ్మాయిని చూడా లనిపిస్తూంది. రెండు రోజుల్లో మళ్ళీ తిరిగి వస్తానే!'' అన్నాడు గోపాలరావు భార్యతో.

''నేను కూడా మీతోటే వస్తాను పదండి'' అంది సావిత్రమ్మ.

''మీ ఆడాళ్ళతో ప్రయాణం కుదిరేది కాదులే! నేనే వెళ్ళి వస్తాను!''

''ఏమయినాసరే! మీరు ఒంటరిగా పోవటానికి వీల్లేదు. పోతే ఇద్దరం పోదాం, మానేస్తే ఇద్దరం మానేద్దాం!'' మొండి కేసింది సావిత్రమ్మ.

బోసి నోటితో చిరునవ్వు నవ్వాడు గోపాలరావు. భార్య మనస్తత్వం ఆయనకి బాగా తెలుసు. వయసు మీద పడుతున్న కొద్దీ ఇద్దరిలో ఏ ఒక్కరూ ఒంటరి తనాన్ని భరించలేక పోతున్నారు. ఒక్క క్షణం ఎవరు కనుమరుగైనా రెండో వారికి పిచ్చెక్కి నట్లు ఉంటుంది. ఆ విషయం తెలిపే భార్య ఆంతర్యం గ్రహించాలని అలా అన్నాడు గోపాల్రావ్.

''ఏమే! పేరు పెట్టుకున్నందుకు ఆ సతీ సావిత్రిలా. నా ప్రాణం పోయే టప్పుడు కూడా వెంట బడి వచ్చేలా ఉన్నావ్!''

''ఛ! పాపం మాటలు మాట్లాకండి. అస్తమానం ఎందుకలా చావు జపం చేస్తారు?'' మందలింపుగా అంది సావిత్రమ్మ.

''చావు దగ్గర పడుతూందిగా అందుకు. ఇద్దరం కట్టకట్టుకుని ఒకేసారి చావంగా! ఒకరు ముందూ, ఒకరు వెనుకా పోక తప్పదు మరి.''

''ఆ విషయం నాకూ తెలుసు. అందుకే మీకళ్ళ ముందు పసుపు కుంకుమలతో. . పచ్చగా. .ముందు నేనే రాలి పోవాలని ఆ భగవంతుడ్ని రోజూ కోరు కుంటున్నాను.'' పుస్తెలు కళ్ళకద్దుకుంటూ అంది సావిత్రమ్మ.

''ఎంత స్వార్థపరురాలివె నువ్వు— నన్ను దుఃఖంలో ముంచి నీ అంతట నీవు చల్లగా జారుకోవా లని చూస్తున్నావా! నువ్వు లేకుంటే, నేను క్షణం కూడా బ్రతకలేను. ఇన్ని ఏళ్ళ నుండి ఈ జీవితంలో. .. నాకు తోడు నీడగా నిల్చావు. నువ్వే లేక పోతే. .. నా బ్రతుకు శూన్యమవుతుందే! అయినా నీ చావును కళ్ళరా చూడగల శక్తి, ధైర్యం నాకు లేవు. ఆ దృశ్యాన్ని వూహించడు. కూడా ఊహించ లేక పోతున్నాను. ఏదిఏమయినా నీ కన్నా ముందు నేనే పోవాలన్నది నా కోరిక! నా కన్నా నీకు ధైర్య మెక్కువ. న వ్వెలాగయినా తట్టుకోగలవు!'' రుద్ధ కంఠంతో అన్నాడు గోపాల్రావ్

ఆ మాటలతో పొంగి పొరలుతున్న దుఃఖంతో అకస్మాత్తుగ భర్తవడిలో వాలిపోయి బావురుమంది సావిత్రమ్మ.

''అంత మాట అనకండీ! నేను భరించలేను'' అని చిన్న పిల్లలా ఏడుస్తున్న భార్య తలను ఆప్యాయంగా నిమురుతూ బుజ్జగించాడు గోపాల్రావు.

నూసి వున్న ఆయన కన్నుల్లో నుండి రెండు అశ్రుకణాలు రాలి సావిత్రమ్మ . తలను అభిషేకం చేశాయి.

● ● ●

కాలం అత్యంత వేగంగా ముందుకు దూసుకుని పోతున్నది. ఇప్పుడు ఎనభై ఐదు సంవత్సరాల ముసలి వగ్గయినాడు గోపాలరావు. దేహమంతా వరుగులా ముడుముకుని పోయింది. ఎక్కడి కక్కడ శరీరంలో కండలు కరిగి తరిగి, చర్మం వేలాడు తున్నది ఒంట్లో శక్తి పూర్తిగా నశించి పోయింది. లావుగా దుండులా ఉండే గోపాలరావు ఇప్పుడు బక్క చిక్కి అస్థికల గూడులా తయారయ్యాడు.

ఒంటరి తనం భరించడం ఆయనకి బ్రహ్మ ప్రళయంగా ఉంది. వయసు మళ్ళే కొలదీ జిహ్వా చాపల్యంతోపాటు నిరాశ నిస్పృహలు గుండెల్లో గూడు కట్టు కున్నాయి.

ఒక్కసారి అబ్బాయిని చూస్తే.. అమ్మాయి రా దేమిటి? ఎందుకు వస్తుంది? పరాయి ఇంటిలో ఉన్న తను —నాన్న కోసం పరుగెత్తుకుని ఎలా రాగలదు?

తనలో తాను సరిపెట్టు కోవాలన్న ఈ ప్రయాస వ్యర్థమే. అయింది.

రాను రాను మనసు వికలం కాసాగింది.

రోగం తనను క్రుంగ దీస్తూంది. దీర్ఘ రోగం



సిల్ శత్‌రంజ్
అందం, వైభవం - ఇవి రెండూ ఇపుడు మీ ఇంట. హరివిల్లులోని ఆకర్షణీయమైన రంగులలో. ఇవి తేలికైనవి. అనుకూల మైనవి. మీరు ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్ళగలరు— పార్టీలకు, పిక్‌నిక్‌లకు. సెలవ రోజుల్లో దీనిపై కూర్చోండి. తినండి. నిద్రించండి. ఆడుకోండి. దీనితో మీరు ఇలాంటివి ఇంకా ఎన్నో చేయగలరు.
సిల్ శత్‌రంజ్
చూడడానికి చేతితో అల్లిన చాపలాగా వున్నా దానికంటే ఎంతో మేలైనది ఎక్కువకాలం మన్నుతుంది. కడగడానికి వీలైనది.
ఇది, ప్లాస్టిక్స్‌ను గురించి అంతా తెలిసిన సుప్రీమ్ వారి ఉత్పాదన.
SIL
తయారుచేయువారు:
సుప్రీమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పో. బా. నం. 7881,
బొంబాయి 400 058.
పంపిణీదార్లు:
జనరల్ ట్రేడింగ్ కం.
18, 2వ పోపల్‌వాడి,
భులేశ్వర్, బొంబాయి 400 002.
ఫోన్ : 253680 - 254147
అన్ని ప్రముఖ దుకాణాలలో లభ్యం.
PLUS-SIL-822 TEL

...ట్టి పడేసింది.

తాను కదలలేదు, తన వయసూ, ఆరోగ్యం ...నా తయారయాయి.

తన ఆశ అల్లా పిల్లలను కడసారి చూడాలన్నదే. రాలిపోయేలోగా పిల్లలు వస్తే నిండుగా చూసి ...న్నా మూయాలన్న కోరిక బలంగా వేధించ ...ోంది.

కాల ప్రభావంలో తన వయసే, తన రోగమే ...ను కఠిన పరీక్షకు గురి చేస్తోంది.

అనుక్షణం పిల్లలు తనను చూడడానికి రావడం ...న్నదే ఆలోచన. ఆ ఆలోచనలే అనుక్షణం వేధి...స్తున్నాయి.

దీనికి సాయం—

ఎనభై రెండో సంవత్సరంలో ఒకసారి పక్షవాతం ...చ్చి అతన్ని మంచాన పడేసింది. కుడిచెయ్యి, కుడి ...ాలు, నోరు పని చేయటం మానేశాయి. ఏదో చెప్పా...ని తాపత్రయ పడతాడు. కానీ, మాటలు ముద్దగా ...వడి ఒక్క ముక్కా సరిగా అర్థంకాదు. కాలూ, ...చెయ్యి సరిగా ఉన్నప్పుడు అలాగే మెల్లిగా తిరుగుతూ ...న పనులు తను చేసుకునేవాడు. రెండోసారి వచ్చిన పక్షవాతం అతని జీవితాన్ని... మంచానికి అంకితం ...ేసింది.


మలమూత్ర విసర్జనలు సైతం పక్కలోనే ...టం భరించరానంత బాధను కలిగిస్తున్నది ...గోపాలరావుకు. ప్రతి పనికీ... అందులో ఇలాంటి ...లకు సైతం ఒకరిమీద ఆధారపడి ఉండటం ...ప్రవాహంలో ఉన్న గోపాలరావును క్షణక్షణం క్రుంగ ...దీస్తున్నది. రోజు రోజుకీ బ్రతుకు మీద రోత పుడు...తున్నది. తన జీవిత నాటకానికి ఇంకా భరత ...వాక్యం పలకని ఆ దేవుడి మీద చెప్పరానంత కోపం ...వస్తున్నది. తన జీవితానికి తనే స్వస్తి చెప్పుకుందా...మని అనిపిస్తోంది ఒక్కోసారి మరీ వినుగుపుట్టి...నప్పుడు. కానీ దానికీ అవకాశం లేకుండా పూర్తిగా ...చేతకానివాడ్ని చేశాడు దేవుడు.

...నభై ఏళ్ళ అనుబంధాల్ని తెంచుకుని తన దారి ...ను చూసుకుని వెళ్ళిపోయింది సావిత్రమ్మ.. 'ఈ ...లోకంలో ఎవరికి వారే యమునా తీరే!' అన్న నగ్న ...సత్యాన్ని చాటి చెప్పి గోపాలరావును ఒంటరి వాడ్ని ...చేసి వెళ్ళి పోయింది. భార్య మరణం గోపాలరావును ...మరి క్రుంగ దీసింది. నిరంతరం ఆమె మీది ...ఆలోచనలతో మానసికంగా కృశించి పోయాడు.

గోపాలరావు పెద్ద కొడుకు ఇంట్లో ఉండే ...రోజులను వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు. ఇంటి ...విషయాలను అంతగా పట్టించుకునే వాడు కాదు ...మొదటి నుంచీ. కోడలికీ ఆస్పత్రి ఉద్యోగం. ఇంట్లో ...ఉన్నంత సేపు మామగారికి తనే స్వయంగా సేవలు ...చేస్తుంది. ఆమె లేనప్పుడు చూసుకోవటానికి ...నర్సును ఏర్పాటు చేసింది.

నర్సు డబ్బుల కోసం అక్కడికి వచ్చింది. ...ఆమెకు అప్యాయతలు, అనుబంధాలు ఎందు...కుంటాయి? ఇంట్లో మూడో మనిషి ఉన్నంత ...సేపూ బాగానే చూస్తుంది. ముసలాయన, తను ...తప్ప ఎవరూ లేరని అనుకోవటం ఆలస్యం రుస...రుసలు మొదలు పెడుతుంది.

అస్తమానం పడుకుని ఉండటం వల్ల ముస...లాయన వీపంతా పుండ్లు పడ్డాయి. కొంత కాలానికి అవి పక్వానికి వచ్చి చీము, రక్తం కారటం మొదలు పెట్టాయి. రోజూ ఆ పుండ్లని కడిగి మందు వేయటం మరో అదనపు పనయింది.




తన నికృష్ట జీవితానికి తాను ఏడవని రోజులేదు. గోపాలరావు బ్రతుకు భారంగా తయారయింది. నిమిషాలు, గంటలు లెక్క బెట్టుకుంటూ కాలం వెళ్ళ దీస్తున్నాడు. అందుకనో, లేక ఏమీ తోచకనో గాని నిమిష నిమిషానికి కనపడ్డ వాళ్ళందర్నీ టైమ్ అడగటం అలవాటయింది గోపాలరావుకు.

"నర్సమ్మా! ఇప్పుడు టైమెంత?" అస్పష్టంగా అన్నాడు గోపాలరావు. పొద్దుటి నుంచీ ఏ వంద సార్లడిగాడో లెక్కలేదు. విసు గొచ్చింది నర్సమ్మకు.

"ఎందుకు! అస్తమానం టైమ్ అడుగుతావ్! ఏదో పెద్ద ఆఫీసుకు పోబోతున్నట్లు!" విసురుగా అంది నర్సమ్మ.

"సరే! ఇంక అడగనులేగానీ, ఆ బొచ్చె పట్టు!"

"అబ్బబ్బ! రోజుకు ఎన్నిసార్లెళతావ్! పూరికే అవీ ఇవీ తినొద్దంటే వినవు! అడ్డమైన గడ్డీ తినటం. . . నన్ను బాధ పెట్టడం.. .రేపట్నుండీ అమ్మగారికి చెప్పేస్తాను.. ఈపాడు పని చెయ్య లేనని!" ముఖమంతా చిటచిట లాడించుకుంటూ అంది నర్సమ్మ.

ఈ మధ్య గోపాలరావుకు నిజంగానే జిహ్వా చాపల్యం ఎక్కువయింది. మాట మాటికీ వంటింటి కేసి ఆశగా చూస్తాడు—వంట మనిషి ఏం పల హారం చేస్తున్నదా అని. అది చేసిన్నాడు చేస్తుంది. లేన్నాడు లేదు. ఒక రోజెందుకో పకోడీలు తినాలని అనిపించింది గోపాలరావుకి. ఎవరు చేసి పెడతారు? వంట మనిషి అడిగితే కసురు కుంటుంది. నర్సమ్మ అది నా డ్యూటీ కాదంటుంది. లేకుంటే అవీ ఇవీ తింటే విరోచనాలు అవుతాయి. ఏమీ వద్దు! నోరు మూసుకుని పడుకో అంటుంది.

ఆ తరువాత ఎప్పుడో తీరినప్పుడు కోడలికి చెప్పి చేయించుకుని తింటేగానీ, జిహ్వా చాపల్యం అణగ లేదు గోపాలరావుకు.

చావు దగ్గర పడ్డ నాకు ఇన్ని కోరికలెందుకు? అని తనలో తనే ప్రశ్నించు కుంటాడు గోపాలరావు. అది సమాధానంలేని ప్రశ్న. ఈ శరీరంలో నుండి ప్రాణం ఎగిరి పోయే వరకు నాశనం లేనిది ఒక్క కోరి లకే! ఒక్కోసారి ఇరుగింటి, పొరుగింటి పిల్లలు ఏవేవో తెచ్చుకుని తింటూ ఉంటారు. అడగటానికి అభి మానం, మర్యాద అడ్డు వస్తాయి. బయట వాళ్ళనే కాదు. ఇంట్లో వాళ్ళను కూడా అడగటానికి అభి మానమే. భార్య దగ్గర ఉన్న స్వతంత్రం, అధికారం పరాయి ఇంటి పిల్ల అయిన కోడలి మీద ఎందు కుంటుంది. భార్యలేని లోటు ఇప్పటికీ తెలిసి వస్తున్నది గోపాలరావుకు. ఎంత త్వరగా భార్యను చేరుకుంటానా అన్న ఆత్రత రోజురోజుకీ ఎక్కువ అవుతున్నది అతనితో.

ఇక తను బ్రతక నన్న విషయం అతని మస్తి ష్కంలో మెదల సాగింది.

జీవిత అధ్యాయంలో ఆఖరి అంకంలో పడ్డానన్న భావన మనసులో మిణుకు మిణుకు మంటూంది.

ఆశతో కళ్ళు ఆఖరి చూపుల కోసం, పిల్లల చూపుల కోసం, మాటల కోసం వెతుకులాడు తున్నాయి.

ఇక్కడే జీవిత సత్యం బైట పడేది. ఎవర్నూ కనిపించరు. పలకరించరు.

ఆ ఆలోచనల ప్రవాహంలోనే అతని మస్తిష్కం మూగ వోయింది. దాచుకోగా మిగిలిన కన్నీటి చుక్కలు కడసారి రాలాయి.

రెండు గుడ్లూ గాజుపెంకుల్లా మారి పోయాయి. అతని ఆశ తీరలేదు. అతని జీవన గమనం ఆగి పోయింది!

భార్యను వెతుక్కుంటూ, పిల్లల ఆఖరి చూపులు తలుచుకుంటూ పంచభూతాల్లో లీనమై పోయాడు

*